# శ్రీ పద్ధతి అంటే...

'శ్రీ' అన్నది వరిసాగులో ఓ పద్ధతి. తక్కువ విత్తనం, తక్కువ నీరుతో ఎక్కువ దిగుబడి పొందవచ్చు. రసాయనిక ఎరువులు మాని వేసి సేంద్రియ ఎరువులు వాడాలన్నది 'శ్రీ పద్ధతి'లో చాలా కీలకం.

వరి పూర్తిగా నీటి పంట కాదు.. దానికోసం ఎప్పుడూ నీళ్లు నిలబెట్టాల్సిన అవసరం లేదు అన్నదే 'శ్రీ' పద్ధతి సందేశం.



# 'శ్రీ' సాగు ప్రక్రియలు

## నేల సారం పెంచడం

### చెరువు మట్టి వేయడం

ప్రతి మూడు సంవత్సరాలకు ఒకసారి ఎకరానికి 15-20 బండ్లు చెరువు మట్టి తోలాలి.



### పెంటపోగు ఎరువు, పశు జీవాలు మంద కట్టడం

శ్రీ పద్ధతిలో సాగు చేసే వరికి బాగా కుళ్ళిన పెంట పోగు ఎరువు/ పశువులు, గొర్రెల పెండ తప్పని సరిగా వెయ్యాలి.



### పచ్చి రొట్ట పైరు

సగం పూత దశలో ఉండగా దున్ని, నేలలో కలిపి మురగపెట్టాలి. సాధారణంగా జీలుగ, జనుము వంటి పంటలను పచ్చిరొట్ట పైరుగా సాగు చేస్తారు.



## నారు మడి పెంపకం

ఒక ఎకరానికి 2 కిలోల విత్తనం కావాలి. దీనికి 10 సెంట్లు లేదా 44 చదరపు గజాల నారు మడి కావాలి. నారు మడి వెడల్పు ఒక గజం ఉండాలి. 5 నుంచి 6 అంగుళాల ఎత్తు వుండాలి. అవసరాన్ని బట్టి, సౌకర్యాన్ని బట్టి పొడవును నిర్ణయించుకోవాలి. వీలైతే ఒకేమడి లేకపోతే చిన్న మడులను చేసుకోవచ్చు.



## మడి తయారీ

నారుమడిని నాలుగు పొరలుగా తయారు చేయాలి.

ఒకటవ పొర:

ఒక అంగుళం బాగా చివికిన పశువుల ఎరువు





రెండవ పొర:

ఒకటిన్నర అంగుళాల మట్టి



మూడవ పొర:

ఒక అంగుళం బాగా చివికిన పశువుల ఎరువు

నాల్గవ పొర:

రెండున్నర అంగుళాల మట్టి.

## విత్తనం మండె కట్టడం, చల్లటం

వడ్లను 12 గంటలు నీళ్ళలో నానబెట్టి, గోనె సంచిలో మూటకట్టి 24 గంటలు ఉంచాలి. ఇలా చేస్తే వరి గింజలు మొలకెత్తుతాయి.





గోనె సంచిలో మూట కట్టడం

మొలకెత్తిన వడ్ల గింజలు





## గింజలు చల్లటం

మడిపై చల్లవలసిన విత్తనాన్ని నాలుగు భాగాలుగా చేసుకుని ఒక భాగం తరువాత ఒకటి మొత్తం మడిపై నాలుగు సార్లు చల్లాలి.

నారు మడిపై నీళ్ళు అవసరాన్ని బట్టి రోజూ ఉదయం, సాయంత్రం చిలకరిస్తూ ఉండాలి. మడిపై గడ్డి కప్పాలి.



### గడ్డి కప్పిన మడిపై నీళ్లు చల్లడం

కడవలు వంటివి ఉపయోగించినట్లయితే చేయి అడ్డం పెట్టి నీళ్ళు మెల్లగా చల్లాలి.



తయారైన నారు మడి



## పొలం తయారీ

### దమ్ము చేయడం

పంట వేసే పొలం దున్ని, దమ్ము చేసి చదునుగా ఉండాలి. నాటు వేసేటప్పుడు నీళ్ళు అస్సలు ఉండకూడదు.





### మార్కరుతో గుర్తు పెట్టడం

10×10 అంగుళాల దూరంలో నాటు వేయడానికి ‘మార్కర్లు’ దొరుకుతున్నాయి. ఈ మార్కరును దమ్ము చేసిన పొలంలో లాగినప్పుడు అడ్డం, నిలువు గీతలను గీస్తుంది.

## నాట్లు వేయడం

తయారైన మడి నుంచి నారుని
పళ్ళాలతో పైకి తీసి, నాటు వేసే
పొలానికి తీసుకెళ్ళాలి.





### నాటే పద్ధతి

పొలంలో మార్కరు వల్ల ఇలా అడ్డం,
నిలువు గీతలు కలిసిన చోట
మొక్కనాటు వెయ్యాలి.



8-12 రోజుల లేత నారును ఒక్కొక్క
మొక్కగా నాటాలి.

బొటనవేలు, చూపుడువేలుతో ఒక్కొక్క
మొక్కను మట్టి, గింజతో సహా వేరు చేసి
జాగ్రత్తగా వేరు చేయాలి.



వరి మొక్కలను పైపైన, 'L' అక్షర
ఆకారంలో నాటాలి. మార్కర్‌తో
నిలువు, అడ్డం గీతలు కలిసిన చోటుకి
ఒక అంగుళం పైన మొక్క నుంచి
చూపుడు వేలుతో మెల్లగా లాగి వదిలి
పెట్టాలి.

## నీటి యాజమాన్యం

పొలం తడిచేలా మాత్రమే నీళ్ళు పెడతారు. నేల సన్నటి నెర్రలు కొడుతున్న దశలో మళ్ళీ నీళ్ళు పెట్టాలి. నేలను బట్టి, వాతావరణం బట్టి ఎన్ని రోజులకు ఒకసారి నీళ్ళు పెట్టాల్సి వుంటుందో నిర్ణయించుకోవాలి.





## కలుపు యాజమాన్యం

నీళ్ళు నిలగట్టక పోవటం వల్ల కలుపు ఎక్కువగా ఉంటుంది. ఒక రకంగా చెప్పాలంటే కలుపు పచ్చిరొట్టలా ఉపయోగపడుతుంది. కాబట్టి కలుపును పెరగనిస్తూ నేలలోకి



మరో వీడర్ నమూనా



## పురుగులు, తెగుళ్ళ యాజమాన్యం

రసాయనిక ఎరువులు వాడకపోవటం, రసాయనిక కలుపు మందులు వాడక పోవటంతో పాటు రసాయనిక పురుగు మందులు కూడా వాడక పోవటం శ్రీ పద్ధతి ప్రత్యేకత.

## వరికోత

చేను పచ్చగా ఉన్నపుడే గింజ తయారు వుతుంది. కాబట్టి అదునుకు కోత కోసేలా రైతులు సిద్ధమై ఉండాలి.

